## ఆరోగ్యమే మహాభాగ్యం

• జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి


జేఎన్‌టీయూహెచ్‌లో హెల్త్ క్యాంపును ప్రారంభించిన వీసీ కట్టా నర్సింహారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : ఆరోగ్యమే మహాభాగ్యం అని.. ముందస్తు రోగ నిర్ధారణతో.. వైద్య సేవలు పొందాలని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్‌క్యాంపును వీసీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నర్సింహారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చేసే పనిలో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు శోభారాణి, పద్మావతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని పోచమ్మతల్లి ఆలయ కమిటీ, అఖిలభారత రామ్‌చరణ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, జనసేన ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వెంకటేశ్వర్‌రావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు.

కార్యక్రమంలో నిర్వాహకులు అరవింద్ చెర్రీ, సందీప్ ధనపాల, ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు, రాంబాబునాయుడు, రాజు, శంకర్, మధుసూదన్‌రెడ్డి, మల్లి, రవికాంత్, అనిల్, నర్సింహ, శివ, వినయ్‌కాంత్, సుధాకర్, సుబ్బు, నవీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ విజయం ఖాయం

• కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఘన విజయం సాధించడకం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధ్యక్షతన పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. గత పదేండ్ల పాలనలో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులు, పేదలకు అం దిన సంక్షేమ పథకాల కారణంగానే కూకట్‌పల్లిలో పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించిందన్నారు. ఇపుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు నెలల పాలనలో హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలంతా మరలా బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

### పార్టీ మారతానని ప్రచారం చేయడం బాధాకరం..

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని.. ఇటీవల తాను ఎవరితో మాట్లాడినా ఇతర పార్టీలోకి వెళ్తున్నానని గుసగుసలు వినిపించడం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కండ్లముందు కనబడుతుందని, తాను ఏ పార్టీలోకి వెళ్లడం లేదని మరోసారి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులంతా సంఘటితంగా పనిచేసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలంతా బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### తెలంగాణ భవన్‌కు తరలిన కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ శ్రేణులు

దుండిగల్ : తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గం ఎన్నికల సన్నాహక సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం గెలుపుకోసం చేపట్టాల్సిన చర్యలను వివరించారు.


తెలంగాణ భవన్ వద్ద నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతలు

# వైభవ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠోత్సవాలు


వేంకటేశ్వరస్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, తదితరులు

మియాపూర్, మార్చ్ 27: మియాపూర్ ప్రశాంత్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక, విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

• మాదాపూర్: డివిజన్‌లోని ఆదిత్యనగర్ కాలనీలోని సాయి గణేశ్ ఆలయ పునః నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో చీటింగ్.. నిందితుడికి జైలు

జగద్గిరిగుట్ట, మార్చి 27 : నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రుణం తీసుకున్న వ్యక్తికి కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా దేవరుప్పల మండ లం కడవెండి గ్రామానికి చెందిన పెద్ది రవి (38) చంద్రగిరినగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసేవాడు. ఈ క్రమంలో అదేప్రాంతానికి చెందిన లత అనే మహిళ తన భర్త చనిపోవడంతో వచ్చిన రూ.10లక్షలు ఇన్స్యూ రెన్స్ సొమ్మును 2012లో రవికి అప్పుగా ఇచ్చింది. ఆమెను నమ్మించేందుకు తనకు ఆయోధ్యనగనర్‌లో ప్లాట్ ఉందని తప్పుడు పత్రాలతోపాటు బ్యాంకు చెక్కు ఇచ్చాడు. కొన్నాళ్ల తర్వాత బాధితురాలు ఆరా తీయగా తనకు ఇచ్చినవి నకిలీ పత్రాలుగా తేలింది. ఈ విషయమై రవిని నిలదీయగా బెదిరింపులకు పాల్పడ్డాడు. దాంతో బాధితురాలు కూకట్‌పల్లి మెట్రోపాలిటన్ కోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో కోర్టు రవికి 2 ఏండ్ల జైలు, రూ. 5వేల జరిమానా విధించింది.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

జగద్గిరిగుట్ట, మార్చి 27 : ఒడిశా నుంచి నగరా నికి గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఒడిశా రాష్ట్రం గణపతి జిల్లా గాంధీనగర్‌కు చెందిన శ్రీకాంత్‌లీమా(35) కొంతకాలంగా నగరంలోకి గంజాయి తరలించి విక్రస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు బుధవారం అతడిని జగద్గిగరిగుట్టలో అదుపులోకి తీసుకుని రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్లపై చెత్త వేయొద్దు.. : ఎస్‌ఎఫ్‌ఏ

అల్లాపూర్, మార్చి 27 : ఇంట్లోని చెత్తను రోడ్లపై వేయొద్దని, చెత్త సేకరించే ఆటోరిక్షా కార్మికులకే అందజేయాలని జీహెచ్‌ఎంసీ శానిటేషన్ ఎస్‌ఎఫ్‌ఏ శివం అన్నారు. బుధవారం మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్, బబ్బుగూడలో ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. చెత్త కుండీలు లేని నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి పరిచి దేశంలోనే బెస్ట్ సిటీ అవార్డు అందుకున్నట్లు వివరించారు. అయితే కొందరు తమ ఇంటి చెత్తను రోడ్లపై వేయడం వల్ల అపరిశుభ్రమైన వాతావరణం నెలకొని రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, చెత్తను ఆటోలకు అందించాలని ఆయన కోరారు.

# కల్లు తాగించి.. వృద్ధురాలి నగలు కాజేశారు..

• నిందితులను పట్టుకున్న పోలీసులు

కుత్బుల్లాపూర్, మార్చి 27: ఓ వృద్ధురాలికి మద్యం తాగించి.. నిర్మానుష్యమైన ప్రాంతానికి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పరారైన దంపతులు పోలీసులకు చిక్కి కటకటపాలయ్యారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ కె.రాములు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ పీర్జాదిగూడ ప్రాంతానికి చెందిన దండుగుల మల్లేశ్(36),లక్ష్మి అలియాస్ లలిత(35)దంపతులు. వీరు కొన్నేండ్ల క్రితం వివాహేతర సంబంధంతో ఒక్కటై కూరగాయాల అమ్మి జీవనం కొనసాగిస్తున్నారు. వ్యసానాలకు బానిసలై ఆదాయం సరిపోక చోరీలకు పాల్పడుతున్నారు. ఈనెల 22న కుత్బుల్లాపూర్‌లోని జయరాంనగర్ కల్లు కాంపౌండ్ వద్ద కుత్బుల్లాపూర్‌కు చెందిన లింగిత భూదేవి(61) అనే వృద్ధురాలు రోడ్డుపక్కన రోటీలు చేసుకొని జీవనం సాగిస్తున్నది. భూదేవితో కల్లు కాంపౌండ్‌లో మాటలు కలిపి కల్లు తాగించి జవహర్‌నగర్‌లోని తమ రెస్టారెంట్‌లో పనిమనిషి కావాలని రోజుకు మూడు వేలు ఇస్తామని నమ్మబలికి స్నేహితుడి ఒమిని వ్యాన్‌లో ఎక్కించుకొని బయల్దేరారు. మార్గమధ్యలో మరో వైన్స్‌షాప్ వద్ద మద్యం తీసుకొని వృద్ధురాలికి తాపించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న వృద్ధురాలిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మెడ, చెవులు, కాళ్లు, చేతులకు ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించి వృద్ధురాలిని అక్కడే వదిలేసి వెళ్లారు. మద్యం మత్తు నుంచి ఆలస్యంగా తేరుకొన్న వృద్ధురాలు తాను మోసపోయానని గుర్తించి ఈనెల 24న పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కుత్బుల్లాపూర్ కల్లుకాంపౌండ్ వద్ద సీసీ కెమెరాల ఆధారంగా ఒమిని వ్యాన్ నంబర్ తెలుసుకుని నిందితులు ఉంటున్న ఇంట్లోనే పట్టుకున్నారు. వారి నుంచి 1.4 గ్రాముల బంగారు చెవికమ్మలు, గ్రాము రెండు గోల్డ్ నోస్‌పిన్‌లు, 13 తులాల వెండి చీలమండలు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. కాగా నిందితులిద్దరూ పాతనేరస్తులుగా తేల్చారు. సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ కె.విజయవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

### చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్..

అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డుపై నడిచి వెళ్తున్న మహిళ మెడలోని చైన్ లాక్కుని వెళ్లిన నిందితులను బుధవారం పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా భమిని మండలానికి చెందిన బగ్గు వెంకటరమణ(28), హిమండి సంతోష్ కుమార్(27) కొన్నేళ్ల కిందట నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటున్నారు. వెంకటరమణ స్విగ్గీలో పని చేస్తుండగా సంతోష్‌కుమార్ ప్రైవేట్ స్కూల్‌లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వచ్చే డబ్బులు సరిపోక వారు చోరీలకు పాల్పడుతున్నారు. ఈనెల 21న బైక్‌పై అల్వాల్ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో మధ్యాహ్నం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న తల్లీకూతురును గమనించారు. తల్లి మెడలో ఉన్న రూ. 3 లక్షల విలువ చేసే 3.7 తులాల బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యారు. బాధితురాలు అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొన్న పోలీసులలు నిందితులను కొంపల్లిలో పట్టుకున్నారు. వారి వద్ద చైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# ఇద్దరు ఆర్‌ఎంపీలపై కేసు

కుత్బుల్లాపూర్, మార్చి 27 : ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఇద్దరు ఆర్‌ఎంపీలపై పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ కేసు నమోదైంది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ సీహెచ్ హన్మంతరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుండ్లపోచంపల్లిలోని వసంత్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ నిర్వాహకుడు గిరినార్‌తో పాటు అదే ప్రాంతంలోని మరో ఆర్‌ఎంపీ వైద్యురాలు కవిత శ్రీకృష్ణ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో రెండు పడకలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు క్లినిక్‌లను టీఎస్‌ఎంసీ బృందంతో కలిసి పరిశీలించగా నిజమని తేలడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that Our Clients, SRI. AMIT HANSANI, S/o. Sri. Ram Chand Hansani & SMT. MONIKA WADHWANI HANSANi W/o. Sri. Amit Hansani, intends to Purchase Schedule Flat Property from SMT. ANUSUYIA JOSHI, W/o. Sri. Dharamvir Joshi & SRI. PRAVEEN JOSHI, S/o. Sri. Dharamvir Joshi having acquired the same under registered Sale Deed bearing Doc. No. 1196/2014, dated 26th day of March, 2014.

If any person/s, institutions, Banks, charitable trust, government department or any other financial Institutions or agencies have got any claim, right, title, interest or objections over the schedule property, they may contact the undersigned with all the relevant documents in writing within (7) Seven days from today, failing which the sale transaction would be completed by getting Sale deed registered or final financial transaction done and objections, if any received thereafter will not be entertained and deemed to have been waived.

**SCHEDULE PROPERTY**

All that the piece and parcel of Apartment No. G 4 in Ground Floor, with H.No. 2-108/AHPA/B/G-4, (PTIN No.1129953494) in Block-B, with built up area of 1275 Sq. ft. including common Areas together with one Car Parking slot, constructed in the Project named as "Aparna Hill Park Avenues", along with undivided share of land admeasuring 38 Square Yards out of 25,212.15 Square Meter in Survey No. 275(P) of Chandanagar Village, Serilingampally Mandal , Ranga, Chandanagar Village, Serilingampally Mandal, Ranga Reddy District, and bounded as follows: NORTH by: Open Sky, SOUTH by: Open Sky, EAST by:Open Sky, WEST by: Corridor

**Sd/- M/s. VSK AND CO.,**
Advocates
5B, 5th Floor, Surya Cyber Space, Opp: Image Hsptl Road, Ground floor, Madhapur, Metro Pillar No. C1762, Hyderabad–500081, 9640017472

